గిరిజన సమస్యల పరిష్కారానికి చౌదరి లక్ష్మీనారాయణ కృషి

విశాలాంధ్ర - జలుమూరు : శ్రీకాకుళం జిల్లాలో గత కొంతకాలంగా శ్రీకాకుళం మన్యం జిల్లాల ఐటీడీఏ పరిధిలో అనేక సమస్యలతో గిరిజనులు కొట్టుమిట్టాడుతున్నారని వీటిని తెలియజేయుటకు శనివారం ఢిల్లీ పర్యటనకు వెళు న్నట్లు గిరిజన ఐక్యవేది సంఘ నాయకులు చౌదరి లక్ష్మీ నారాయణ తెలిపారు. జిల్లాలో అనేకమంది నకిలీ ఎస్టీలుగా కొనసాగుతున్నారని అనేక గ్రామా లకు పాఠశాల భవనాలు రహదారి నిర్మాణాలు నేటికీ జరగలేదని, ఇటువంటి అనేక సమస్యలతో పాటు జిల్లా కేంద్రం శ్రీకాకుళం గిరిజన భవనాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా అక్కడ వారు వసతి గృహం పేరుతో వినియోగిస్తున్నారని, దీనిని తక్షణమే మాకు అప్పగించాలని జిల్లా అధికారులు కోరినా ఫలితం లేకపోవడంతో ఢిల్లీలో కేంద్ర గిరిజన వ్యవసాయ శాఖ మంత్రి ఎస్సీ నేషనల్ కమిషన్ చైర్మన్ ని పార్లమెంట్ కమిటీ సభ్యులను కలసి తమ సమస్యలను విన్నవించుకుంటున్నానని లక్ష్మీనారాయణ తెలిపారు.

ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత : అదనపు జిల్లా ఎన్నికల అధికారి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకుంటున్న వయోవృద్ధులను యువత ఆదర్శంగా తీసుకోవాలని అదనపు జిల్లా ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక బాపూజీ కళామందిర్ లో శనివారం జరిగిన కార్యక్రమానికి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ తో కలిసి ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కళాశాలల విద్యార్థులు, ఎన్నికలకు సంబంధించిన అధికార్లు నిర్వహించిన ర్యాలీని సూర్యమహల్ జంక్షన్ నుండీ జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఏడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించి అనంతరం బాపూజీ కళామందిర్ చేరుకుంది. ఈ కార్యక్రమంలో జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకొని భాగస్వాములు కావాలన్నారు. స్వతంత్రం వచ్చిన వెంటనే మనకి ఓటు హక్కు వచ్చిందని, ప్రతి ఒక్కరికి ఓటు యొక్క ప్రాముఖ్యత తెలియజేసేందుకు భవిష్యత్ భాధ్యతను నిర్వహించి దేశానికి సేవ చేయాలని, ప్రతీ విద్యార్థి, యువత ఓటు హక్కు వినియోగించు కుంటున్న వయో వృద్ధులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు ఓటర్ గా నమోదవ్వడంతో పాటు తన చుట్టు ప్రక్కల వారు ఓటర్ గా నమోదు అయ్యారో లేదా గ్రహించి వారు కుడా ఓటర్ గా నమోదు చేసుకొనేలా భాధ్యత వహించి దేశానికి మంచి భవిష్యత్ ఉండేలా సేవ చేయాలన్నారు. శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ స్వతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగం ఏర్పాటు చేశారని, అందులో ప్రజలకి ఓటు హక్కు కల్పించారన్నారు. అటువంటి ఓటును అర్హులైన ప్రతీ ఒక్కరు వినియోగించు కోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకొని వినియోగించు కోవాలన్నారు. ఓటు నమోదు నిరంతర ప్రక్రియ అని రాజ్యం కల్పించిన హక్కును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవలన్నారు. రెవెన్యూ అధికారి వెంకటేశ్వర రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి, శ్రీకాకుళం నియోజకవర్గం ఎన్నికల అధికారిణి సాయి ప్రత్యూష మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ భారత రాజ్యాంగం 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికి ఎన్నికల కమిషన్ ఓటుహక్కు కల్పించిందన్నారు. బాపూజీ కళామందిర్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రం జాయింట్ కలెక్టర్ సందర్శించారు. కార్యక్రమంలో నూతనంగా ఓటు హక్కు కలిగిన యువతీ, యువకులకు ఓటరు కార్డులు అందజేశారు. ప్రతి ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వయో వృద్ధులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరితో అదనపు జిల్లా ఎన్నికల అధికారి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, మున్సిపల్ కమిషనర్ డివివిడి ప్రసాద్, అదనపు ఎస్పీ కె. వెంకటరమణ, సెట్శ్రీ సీఈఓ ప్రసాద రావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, సన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ జయరాం. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రధాన ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఓటర్లు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును కలిగి ఉండాలి

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : లక్ష్మీనర్స్ పేట గ్రామంలో తేది 25/01/2025 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ మరియు ఓటర్ల ప్రతిజ్ఞ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్/ప్రధానోపాధ్యాయుడు/సక్షం జిల్లా కన్వీనర్/సామాజిక వేత్త/దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు/ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లయన్.డా.ఎం.కె.మిశ్రోబీ కస్తూరిబా విద్యాలయం ఎస్.ఓ. ఎం.వి.అంబికాబీ గ్రామ రెవెన్యూ అధికారి రమణమ్మబీ డిజిటల్ అసిస్టెంట్ భాస్కర్ రావుబీ ఉమెన్ వెల్ఫేర్ సెక్రెటరీ భాగ్యలక్ష్మిబీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణబీ ఉపాధ్యాయులు ఉపేంద్రబీ సునీతబీ సాయి బాలబీ స్వర్ణలతబీ లక్ష్మీబీమాలతిబీధన లక్ష్మిబీనిర్మలబీ అరుణబీ లీలావతి మరియు విద్యార్థి -విద్యార్థీనీలు పాల్గోన్నారు.

ప్రయాణీకుల భద్రత మన లక్ష్యం కావాలి

విశాలాంధ్ర - సోంపేట : ప్రతిరోజు ఆటోల ద్వారా వివిధ ప్రాంతాలకు తరలించే ప్రయాణీకుల భద్రత మనందరి లక్ష్యం కావాలని అందుకోసం ఆటో డ్రైవర్లు సమర్థవంతంగా తమ విధులు నిర్వహించాలని సోంపేట సీఐ మంగరాజు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.గోవిందరాజులు పేర్కొన్నారు. సోంపేటలో పలువురు ఆటో డ్రైవర్లుకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నింటి కన్నా ముందుగా వాహనాల కండిషన్ బాగా ఉండేలా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రయాణంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా భద్రతకు పెద్దపీట వేయాలని సూచించారు. ఒక డ్రైవర్ నిర్లక్ష్యం వలన ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలిసే సందర్భాలు అనేకంగా ఉన్నాయని గుర్తు చేశారు. దీని వలన ఆయా కుటుంబాల్లో చీకట్లు కమ్ముకుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లవరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు నియామక పత్రాలు

విశాలాంధ్ర - పలాస : కాశీబుగ్గ ఐసిడిఎస్ పరిధిలో పలాస మండలానికి సంబంధించి అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు విడుదల చేసిన నోటిఫికేషన్ ను అనుసరించి ఇటీవల నిర్వహించిన ఇంటర్వ్యూలో ముగ్గురు ఎంపికయ్యారు. అయితే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్థానికంగా అందు బాటులో లేకపోవడంతో ఇందుకు సంబంధించిన నియామక పత్రాలను ఎమ్మెల్యే కార్యాలయంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కుత్తుం లక్ష్మణ్ కుమార్ శనివారం పంపిణీ చేశారు. పీఎం జన్ మన్ లో భాగంగా తర్లాకోట పంచాయితీలో నూతనంగా మంజూరైన కొటారింగి తాళ్లభద్ర, సిరిపురం గ్రామాలకు అంగన్వాడీ కార్యకర్తలుగా ఎంపికైన సవర జానకి, సవర రజినీ, లోత్తూరు పంచాయతీ పెద్దపల్లియకి చెందిన సవర ప్రమిల నియామక పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సి. డి.ఎస్. పి.ఓ కె.పార్వతి, మండల ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్, బడ్డ నాగరాజు, లోడగల కామేష్, హెూరియా మోహన్‌రావు, ముఠిపింటి కుమార్ రాజ, సవర సోమేశ్, అవుగన దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా..వెంకటలక్ష్మి

విశాలాంధ్ర - పలాస : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటర్ గా నమోదు కావాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జె వెంకటలక్ష్మి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినో త్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల అర్థశాస్త్రము రాజనీతి శాస్త్రము విభాగాల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినం ప్రాముఖ్యత పై క్విజ్, వక్తృత్వ, రంగవల్లి పోటీలను నిర్వహించారు. వక్తృత్వ పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలుగా ఎం.పూజిత సెకండ్ బిఎ, ఎస్ చందు ఫస్ట్ బీకాం, జి సుమలత ఫస్ట్ బీకాం, విజేతలుగా నిలిచారు. క్విజ్ పోటీలలో ఐ చామంతి టీం ప్రథమ స్థానం ను జి సుమలత టీం ద్వితీయ స్థానాన్ని పొందారు. రంగవల్లి పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానాలను ఎస్ సౌమ్య సెకండ్ ఎంపీసీఎస్, కె మమత ఫస్ట్ జెడ్ సి ఏ లు పొందగా తృతీయ స్థానాన్ని ఎం నీలిమ ఫస్ట్ బీకాం గెలుపొందారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన యువతి యువకులు అందరూ ఓటరు జాబితాలలో ఓటర్లుగా నమోదు చేసుకోవాలని భవిష్యత్తు ఎన్నికలలో ఓటు హక్కుని సద్వినియోగపరచుకొని సమర్థవంతమైన ప్రభుత్వ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థినిలు అధ్యాపకతర సిబ్బంది పాల్గొన్నారు.

పాదుపులు తప్పనిసరిగా చేయాలి : పీడీ పైడి కూర్మారావు

విశాలాంధ్ర - మందస : మండలంలో పంచ సూత్రాలు పాటిస్తున్న ఏ గ్రేడ్ సంఘాలన్నీ తమ గ్రామ సంఘంలో వి.వో. జెండర్ పొదుపులు తప్పని సరిగా చేయాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మా రావు తెలిపారు. శనివారం మండల పరిధిలోగల నారాయణపురం గ్రామ సంఘంలో గల సంఘాల పుస్తక నిర్వహణను పరిశీ లిస్తూ సంఘ సభ్యులతో మాట్లాడారు. పొదుపు ఖాతాలలో నిధులను సక్రమముగా ఉపయోగించు కోవడంతోపాటు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల కోసం యూనిట్లు స్థాపించుకోవడానికి ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ పేరుతో బ్యాంకులు తక్కువ వడ్డీకే వ్యక్తిగతంగా మహిళలకు యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేస్తున్న వస్తువులను ఆన్లైన్ డిజిటల్ కామర్స్ లో నమోదు చేసుకుని మార్కెటింగ్ చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వి.వో.ఏ. లాలాక్షి తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

బహుజనులకు అండగా బహుజన్ సమాజ్ పార్టీ

విశాలాంధ్ర - సోంపేట : దేశంలో గల కోట్లాది మంది బహుజనులకు అన్ని విధాలుగా అండగా నిలిచేది ఒక్క బహుజన్ సమాజ్‌పార్టీ అని ఆ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే లఖే రాజారావు పేర్కొన్నారు. సోంపేటలో ఇచ్ఛాపురం నియోజకవర్గం బిఎస్‌పి సమావేశం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేదవర బిసాయి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజారావు మాట్లాడుతూ అన్ని విధాలుగా అణగారి ఇప్పటికీ వెనుకబాటుకు గురౌతున్న బహుజన వర్గాలకు ఎన్నికల్లో హామీలిచ్చి అరచేతిలో స్వర్గం చూపించడమే రాష్ట్రంలోను, దేశంలో ప్రధాన రాజకీయపార్టీలు చేస్తున్న పని అని పేర్కొన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఎంతో మంది పెద్దల పోరాట ఫలితమని గుర్తు చేశారు. అటువంటి స్టీల్‌ప్లాంట్‌పై కన్నేసిన కేంద్ర పెద్దలు ప్రజలకు తాయిలాలు చూపిస్తూ ప్లాంట్‌ను కార్పోరేట్‌లకు కట్టబెట్టే కుట్రలు సాగిస్తున్నారని ఆరోపించారు. సమాజంలో ఇప్పటికీ వెనుకబాటు తనానికి ప్రధాన రాజకీయ పార్టీలే కారణమని విమర్శించారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ద్వారా అవకాశాలు పొందిన ప్రతి ఒక్కరు బహుజనులకు అండగా నిలిచేందుకు బిఎస్‌పిని బలోపేతం చేసేందుకు అన్ని విధాలా సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు ఎల్.గరికివాడు, జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు, జన్నెల ప్రసాద్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రిలయన్స్ స్కాలర్షిప్‌కు ఎంపికైన పైడిపిల్లి మేఘన

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : విద్యార్థినీ, విద్యార్థులందరూ ప్రాంగణ నియామకాల్లో సత్త చాటాలని, కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ శనివారం తెలిపారు. స్థానిక ఎనభై అడుగుల కూడలి వద్దగల కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో బిసిఏ మొదటి సంవత్సరం చదువుతున్న పైడిపిల్లి.మేఘన జాతీయ స్థాయిలో నిర్వహించిన లక్షాఏభై వేల రూపాయల రిలయన్స్ స్కాలర్షిప్ కు ఎంపిక అయినట్లు కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన రిలయన్స్ స్కాలర్షిప్ కు తమ కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం చాలా ఆనందదాయకమని, పోటీ పరీక్షలకు కూడా తమ కళాశాలలో ఇచ్చే క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఒక ముఖ్య కారణమన్నారు. విద్యార్థినిలందరూ ఎంపికైన పైడిపిల్లి.మేఘనను ఆదర్శంగా తీసుకొని, ప్రాంగణ నియామకాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పైడిపిల్లి.మేఘనను సత్కరించారు. మేఘన మాట్లాడుతూ స్కాలర్షిప్ కు ఎంపిక అవడం ఆనందంగా ఉందని దీనికి కారణం కళాశాల యాజమాన్యం స్కాలర్షిప్ టెస్ట్ పడినప్పటి నుండి పరీక్ష అయ్యేవరకు ముందుండి నడిపించారని, భవిష్యత్ లో కూడా మంచి ప్రాంగణ నియామకాలు సాధించి కళాశాలకు, నాకు జన్మనిచ్చిన తల్లితండ్రులకు మంచి పేరు తెస్తానని తెలిపింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కే.వేణు, కంప్యూటర్ విభాగాధిపతి ఎల్.ప్రసాద్, ఎన్.సిసి పీవో ఎల్.మోహన్ రావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న సాగుపట్ల ఆసక్తి చూపుతున్న రైతులు

300 ఎకరాల్లో పండిస్తున్న మొక్కజొన్న పంట

విశాలాంధ్ర - నరసన్నపేట : రబీ సీజన్‌లో మొక్కజొన్న సాగు పట్ల రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాది మొక్కజొన్నకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర రైతులకు సంతృప్తికరంగా ఉండటంతో ఈ సంవత్సరం ఆరుతడి పంటగా అధిక విస్తీర్ణంలో పంట సాగుచేస్తున్నారు. మండలంలోని గోపాలపెంట, కిళ్ళాం, పెద్ద కరగాం, కంబకాయ, ఉర్లాం, కోమర్తి, దేవాది, మాకివలస, పారశిల్లి, చిక్కాలవలస, నడగాం తదితర పంచాయితీ గ్రామాల్లో మొక్కజొన్న సుమారు 300ఎకరాల్లో పండిస్తున్నారు. గత సంవత్సరం సుమారు 450ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగుచేయటం పాఠకులకు తెలిసిందే. అయితే ప్రస్తుతం పొలాల్లో మినుము, పెసర పంటలు ఉండటంతో వాటిని తీసిన తర్వాత మొక్కజొన్న సాగు మరింత పెరుగుతందని రైతులు చెపుతున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయాధికారి, కె.సునీత విశాలాంధ్రతో మాట్లాడుతూ మండలంలో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేస్తున్నారని, మొక్కజొన్నకు మూడు సార్లు నీటి యాజమాన్యం చేపట్టాలని, అలాగే మొక్కజొన్నకు కత్తెర పురుగుతో నష్టం వాటిల్లుతుందని అన్నారు, దీని నివారణకు క్లోరంట్రిలిప్రోల్ పురుగు మందును ఒక ఎకరాకు 60ఎం.ఎల్ చొప్పున్నా పిచికారి చేయాలని తెలిపారు. వీటితో పాటు కార్బోఫ్యూరాన్ గుళికలు 3కిలోలు మొక్కల మొవ్వులో వేయాలని అన్నారు. అంతేకాక 2024-25సంవత్సరానికి గానూ మొక్కజొన్న క్వింటాళ్ళకు రూ.2,225 ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.

2 కోడి పుంజులు వేలం వేసిన పోలీసులు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం రెండు కోడి పుంజులను పోలీసులు వేలం వేశారు. పోలాకి ఎస్.ఐ, రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో మొదటి కోడి పుంజు గొట్టిపల్లి పంచాయితీ రెడ్డికిపేట గ్రామానికి చెందిన శిల్లా రాంబాబు రూ.1700కు, రెండవ కోడి పుంజు ఉప్పినివలస గ్రామానికి చెందిన సవలాపురం అప్పన్న రూ.2,500కు వేలం పాటలో కైవసం చేసుకున్నారు. సుమారు 30మంది పాల్గొన్న ఈ వేలంపాటలో విఆర్వోలు, అఖిల, వెంకటరావుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ నేరాలపై టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి

విశాలాంధ్ర - సోంపేట : స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సోంపేట సర్కిల్ పరిధిలో నాటుసారాకు సంబంధించి గాని మద్యం విక్రయాలకు సంబంధించి గాని ఎటువంటి అవకతవకలు, అక్రమాలు జరిగినా టోల్‌ఫ్రీ నెంబరు 14405కు కాల్ చేసి ఫిర్యాదు ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ కె.బేబీ తెలిపారు. ఈ ఫిర్యాదుపై వెంటనే సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

బుల్లెట్ కన్నా.. బ్యాలెట్ మిన్న

విశాలాంధ్ర - కొత్తూరు : ఓటు ఎంతో పవిత్రమైనదని, ఓటుహక్కు వినియోగం మహాయజ్ఞం వంటిదని, బుల్లెట్ కన్న బాలెట్ మహా శక్తి వంతమైనదని జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కుదమ తిరుమలరావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కుద్దిగాం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. స్వచ్ఛంద బోధకురాలు పత్రి మంగాదేవి మాట్లాడుతూ మన సువిశాల స్వతంత్ర భారతదేశ సత్ఫలితాలకు ప్రజాస్వామ్య నేపథ్యమే ప్రధాన కారణమని అన్నారు. స్థానిక అంగన్వాడీ కార్యకర్త బోడసింగి స్వాతి మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటువేసినచో, స్వచ్ఛమైన పరిపాలనకు నాంది పలికినట్లౌతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్ర సహాయకులు దాసరి సాయిలీల, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు కరిమి ముద్దులమ్మ, స్థానిక పౌరులు రామినేని రమణ, బెజ్జివరపు స్వాతి, మేడిపల్లి మాధవి, ఎం.శకుంతల, పత్రి భవాని తదితరులు పాల్గొన్నారు. తొలుత తిరుమలరావు అందరిచే ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ గావించారు. భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతిఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము అంటూ అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తిరుమలరావు ఓటు విలువ చాటే స్వీయగీతాలను ఆలపించి చైతన్యపర్చారు. అనంతరం మిఠాయి పంపకం జరిగింది.

భవిత మార్చే ఓటు.. ప్రజల చేతిలో ఆయుధం

ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవ కార్య క్రమాన్ని రణస్థలం మండల తహసిల్దార్ ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హాజరై మాట్లాడుతూ ప్రజా స్వామ్యానికి మూల స్థంభం ఓటని, భారత దేశ పౌరులుగా మరియు ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆఫీస్ నుండి ర్యాలీ ని నిర్వహించడం తో పాటు హైవే నెం. 16 రహదారిపై మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష రూపాయల వితరణ

విశాలాంధ్ర - హిరమండలం : మండల కేంద్రమైన హిర మండలం దేవరశెట్టి వీధిలో ఉన్న శ్రీ సత్య సాయి సేవ సమితి మందిర పునర్ నిర్మాణ నిమిత్తం హిర మండలం ప్రేమ సాయి వృద్ధా శ్రమ అధ్యక్షులు, హిరమండలం మాజీ సర్పంచ్ అందవరపు అబ్బాయి శనివారం లక్ష రూపా యల చెక్కును మందిర కన్వీనర్ ఊన్న వెంకటరమణకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా మందిర్ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, మందిర నిర్మాణ సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొవాలని బాబా వారి 100వ జయంతి వేడుకలు నాటికి నూతన మందిర నిర్మాణం చేపట్టుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హిరమండలం శ్రీ సత్యసాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ బెహరా సురేష్ (చంటి మాస్టారు), అందవరపు ధనుంజయ, ధర్మేంద్ర, బుచ్చబ్బాయి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు లభించింది. 2024 ఓటర్ల జాబితా రూపకల్పనలో, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో అత్యుత్తమ పని తీరు కనబరిచినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లాకు చెందిన మరో నలుగురు ఎన్నికల అధికారులు కూడా ఈ అవార్డును అందుకున్నారు. 2024 ఎన్నికల నమోదు ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్, ఆయన బృందం చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డు జిల్లా అధికారుల కృషికి ఒక గుర్తింపుగా నిలుస్తుంది. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు జిల్లా నుంచి అవార్డు అందుకున్న వారిలో శ్రీకాకుళం మండలం తహసీల్దారు సిహెచ్.గణపతి, పలాస అసెంబ్లీ నియోజకవర్గంలోని బీఎల్ఓ ఐ.నీలవేణి, శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలోని బీఎల్ఓ వంజరాపు జగన్నాథరావు, కలెక్టరేట్ సి సెక్షన్ టెక్నికల్ సపోర్టర్: ఎం.సత్యనారాయణ కూడా ఉన్నారు.

హైస్కూల్లో భవనానికి వీజీకే మూర్తి పేరు పెడతాం

విజికే మూర్తి సంస్మరణ సభలో ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఎన్టీర్ మున్సిపల్ హైస్కూల్ లో నూతనంగా నిర్మించిన భవనానికి విజికేమూర్తి పేరు పెడతామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో కామ్రేడ్ వీజీకే మూర్తి సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంఎల్ఏ పాల్గొని మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం నిత్యం పాటుపడిన విజయకే మూర్తి లాంటి వ్యక్తిత్వం ఎందరి కో ఆదర్శ మన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించినాడే ఆయనకి మనమిచ్చిన ఘనమైన నివాళి అవుతుందన్నారు. పూర్వ శాసన మండలి సభ్యులు యం.వి.ఎస్.శర్మ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు,స్థానిక మాజీ శాసనసభ్యులు గుండ.లక్ష్మీదేవి, సిపిఎం ప రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.తులసీదాస్ మాట్లాడుతూ యావజ్జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేసిన మహా నాయకుడని కొనియాడారు. గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సాంస్కృతిక రంగంలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ యూనివర్సిటీ ఏర్పాటుకు పాదయాత్ర నిర్వహిం చారని అన్నారు. విజికే మూర్తి గారు జీవిత విశేషాలు ఉద్యమాలకు సంబంధించి ప్రజాశక్తి ప్రత్యేకసంచికను ఆవిష్కరించారు. ప్రారంభానికి ముందు వీజికే మూర్తి చిత్రపటాని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిక్కాల గోవిందరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి, సౌత్ సెంట్రల్ జోన్ ఇన్స్యూరెన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు పి.సతీష్, ప్రముఖ కథారచయిత అట్టాడ.అప్పలనాయుడు, డా.సుధీర్, ఎ.పి ఎన్.జి.ఓ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి చౌదరి. పురుషోత్తం నాయుడు, సిపిఐ యం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.ప్రకాష్, ఎన్.టి.ఆర్. యం.హెచ్ స్కూల్ పూర్వ విద్యార్థులు సంఘం జామి. భీమశంకర్, సీఐటీయూ సీనియర్ నాయకులు కేతవరపు. శ్రీనివాస్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె.నాగమణి, రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్ రావు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, విజికే మూర్తి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన జెడ్పీటీసీ

విశాలాంధ్ర - సోంపేట : జెడ్పీటీసీ తడక యశోద పలాసపురం పాఠశాల ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరి రక్షించేందుకు తోడ్పడే మొక్కలను ప్రతి ఒక్కరు పరిరక్షించాలని కోరారు.

సామాన్యుడి చేతిలోని వజ్రాయుధం ఓటు : తహసీల్దార్ హనుమంతురావు

విశాలాంధ్ర - హిరమండలం : సామాన్యుడి చేతిలోని వజ్రాయుధం ఓటు అని తహసీల్దార్ ఎన్ హనుమంత్ రావు, ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్‌రావులు అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్క రించుకొని హిరమండలం ఏబీ రహదారి పైశ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల, హిరమండలం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజా ప్రతి నిధులతో ర్యాలీ జరిగింది 15వ జాతీయ వాటర్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కాళీ ప్రసాద్, తహసీల్దార్ హనుమంత్ రావులు మాట్లాడుతూ నచ్చిన అభ్యర్థిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారానే లభిస్తుందని తెలిపారు. ఓటరుగా దేశ రాజకీయ వ్యవస్థనే మార్చే అవకాశం ఉన్నందుకు మనమందరం గర్వించాలన్నారు. ఓటు హక్కు నమోదు వినియోగంపై అవగాహన కల్పించే దిశగా యేటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఓటు హక్కు పై చైతన్యం కలిగి సరైన ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు..ఈ కార్యక్రమం లో డీటీ కే బాల కృష్ణ, ఆర్ఐ ఉమా మహేశ్వరరావు, సర్పంచ్‌లు విఆర్ఓలు విద్యార్థులు పాల్గొన్నారు.

బండి పాలెం బిటి రోడ్డు కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రణస్థలం : పంచాయతీ లో ఉన్న బండి పాలెం బిటి రోడ్డు నిర్మాణం పనులు కోసం ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్ది కాలంగా బండి పాలెం, నగర పాలెం ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని, అభివృద్ధి పథంలో మన ఎచ్చెర్ల నియోజకవర్గం ను నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భానోజీ నాయుడు, లంక శ్యామలరావు, పీసీని జగన్నాధం నాయుడు,రౌతు శ్రీనివాసరావు, స్థానిక నాయకులు ఎంపిటిసి మజ్జి వెంకటరమణ, గొర్లె జనార్ధన్,గొర్లె హరిబాబు, వాల్లే రమణ, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు ఆయుధం

విశాలాంధ్ర-కవిటీ: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు ఆయుధమని తాహసిల్దార్ బెహరా మురళీ మోహనరావు అన్నారు. ఈ మేరకు శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా కవిటి లో ప్రభుత్వ పాఠశాలల, ఎస్ వి జె కళాశాలల విద్యార్థులచే ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించి కవిటి మూడు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మురళీమోహన రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్ణేతలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండటం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,ఎస్ ఐ రవివర్మ, డిటి కృష్ణమూర్తి, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి, ఆర్ ఐ రమణమూర్తి, రెవెన్యూ సిబ్బంది, ఎస్ వి జే ప్రిన్సిపాల్ భాస్కరరావు, ఎన్ఎస్ఎస్ పిఓలు మహేష్, జగన్నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట: భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18సంవత్సరాలు పూర్తయిన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఎం.లావణ్య అన్నారు. శనివారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్ధార్ కార్యాలయం నుండి స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్ వరకూ మండల స్థాయి అధికారులు, కళాశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల అధికారి, లావణ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పట్ల అవగాహన కల్గివుండి, దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే నాయకులకు ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్, టి.సత్యన్నారాయణ, ఎంపిడివో, బి.మధుసూధనరావు, ఎంఈఓ-1,2, యు.శాంతారావు, పి.దాలినాయుడు, రెవెన్యూ, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో... స్థానిక ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన విద్యార్థులు స్థానిక కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకూ ఓటు హక్కు వినియోగించుకోవాలని నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతీ వ్యక్తీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటుహక్కును విద్యార్థులు నిజాయితీగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరక్టర్, జి.వి.జగన్నాధరావు, ఎన్ఎస్ఎస్ పిఓ, పాగోటి మోహనరావు, డి.కోటేశ్వరరావు, ఎన్.ఆనందరావు, బి.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోలాకి: మండలంలో సచివాలయం దోల జంక్షన్ కూడలి వద్ద

ఓటు హక్కు వినియోగం పై కాలేజీ విద్యార్థులు చేరుకుని మానవహారం నిర్వహించారు. శనివారం సచివాలయం మత్స్యశాఖ అధికారి ఢిల్లేశ్వర్ రావు ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులతో ముందుగా మన దేశ ప్రజాస్వామ్యం ఎన్నికల ప్రభావాన్ని నిలబెట్టేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మండల నీటి సంఘము నాయకులు మిరియాపిల్లి వెంకటప్పలనాయుడు ఎంపీటీసీ ప్రతినిధి తూలుగు అశోక్ మాజీ సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రాంబాబు పంచాయతీ కార్యదర్శి చంద్రరావు మహిళా పోలీస్ సుజనా దేవి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

- తహసీల్దార్ మురళీమోహనరావు బెహరా

విశాలాంధ్ర-కవిటి: దళితుల హక్కులకు భంగం కలిగేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మురళీమోహన్‌రావు బెహరా హెచ్చరించారు. ఈ మేరకు శనివారం మండలంలోని బొరివంక దళితవాడలో సివిల్ రైట్స్ డే సందర్భంగా మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దళితులకు ప్రభుత్వం కల్పించిన భూములను ఎవరైనా అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. దళిత గ్రామాల్లో ఎనిమిది నుంచి పీజీ చదివే విద్యార్థులకు వసతి సదుపాయం అవసరమైతే తమ దృష్టికి తీసుకువస్తే వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా దళిత హక్కులపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ బెందాలం శ్రీరామ్ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను దళితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దుద్ది సతీష్ కుమార్, పంచాయితీ కార్యదర్శి గుణవతి, వీఆర్వో గుర్రాల దివాకర్,దళిత సంఘ నాయకులు మద్దిలి కేశవరావు, బలగ మోహనరావు, బలగ నారాయణ మూర్తి, బలగ డొంబురు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సభ్యులను అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యం

- ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాలం అశోక్

విశాలాంధ్ర-కవిటి: మహిళా సంఘాల సభ్యులను అక్షరాశ్యులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాలం అశోక్ అన్నారు. ఈ మేరకు శనివారం అక్షర వెలుగు పుస్తకాలను ఆయన చేతుల మీదుగా రామయ్యపుట్టుగలో గల అశోక్ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఉల్లాస్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా మండలంలో మొదటి ఫేజ్లో భాగంగా 2046 మంది నిరక్షరాస్యులను వివిధ సంఘాల్లో ఉన్న సభ్యులకు అక్షరాస్యులుగా చేయటంలో ఈ ఉల్లాస్ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు.అడల్ట్ ఎడ్యుకేషన్లో భాగంగా ప్రతి పదిమంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ చొప్పున 2046 మంది ఈ అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ఉల్లాస్ అక్షర వెలుగు పుస్తకాలను ప్రారంభించినట్లు తెలిపారు.అనంతరం కవిటి మండల మహిళా సమాఖ్య భవనంలో శిక్షణా కార్యక్రమం మండల సమైక్య మండల అభివృద్ధి అధికారి వారి ద్వారా శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం గోవిందా, అకౌంటెంట్ పూడి సుహాసిని, మండల సమైక్య కార్యవర్గ సభ్యులు, సీసీలు, వివోఏలు, స్వచ్ఛంద వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో - సైబర్ నేరాలు ఛేధించాలి

జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రస్తుత కాలంలో ఎక్కువ సంఖ్యలో జరుగుతున్న సైబర్ మోసాలు అరికట్టేందుకు, సైబర్ కేసులు సులభతరంగా ఛేదించేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సైబర్ కేసులు త్వరితగతిన ఛేధించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జిల్లాలో ఉన్న పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సైబర్ కేసులు నమోదు, దర్యాప్తు, ఆర్థిక సైబర్ నేరాల్లో పోగుకుట్టుకున్న నగదు ఫ్రిజ్ తదితర అంశాలపై అదనపు ఎస్పీ కెవి రమణ తో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా పోలీసు అధికారులకు సైబర్ నేరాల దర్యాప్తు' కు చేపట్టాల్సిన మెళుకవులు, తీసుకోవాల్సిన చర్యలు, కేసులు సులభతరంగా ఛేదించేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే పద్ధతి పై జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సూచనలు దిశ నిర్దేశాలు చేశారు .సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వేధింపులు, ఓ.టి.పి. ఫ్రాడ్స్, ఆర్థిక మోసాలు, మొబైల్ లోను యాప్స్, లింక్స్ వంటి నేరాల్లో దర్యాప్తు ఏవిధంగా చేయాలి, సాక్ష్యాలను ఏవిధంగా సేకరించాలి, నిందితులను ఏవిధంగా గుర్తించాలన్న విషయాలపై పోలీసు అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - ఎన్సిఆర్పి పోర్టల్ లో నమోదు కాబడిన ఫిర్యాదు రిజిస్టర్ నందు వివరాలు తో బాధితుని మాట్లాడి కేసుల దర్యాప్తు తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులు ను ఆదేశించారు. సైబర్ పోలీసు పోర్టల్ లో నమోదు కాబడిన ఫిర్యాదు వివరాలు పరిశీలించి కేసులు త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో బాధిత వ్యక్తులు పోగొట్టుకున్న నగదును గోల్డెన్ అవర్ లో ఫ్రీజ్ చేయించి కేసులు దర్యాప్తు అనంతరం చట్ట ప్రకారం కోర్టు ద్వారా ఫ్రీజింగ్ చేసిన నగదును బాధితులకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ ముందు డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు వారి కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ నుంచి పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్ల క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కవిటి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్ల 2025వ సంవత్సరపు నూతన క్యాలెండర్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం రామయ్యపుట్టగలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దుగాన భాస్కర్, యూనియన్ కోశాధికారి జే ప్రేమ్ భూషణ్ రెడ్డి, గొనప ఆనందుకుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూలు వంటల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదు

- జి.రాములు మండల విద్యాశాఖ అధికారి 1

విశాలాంధ్ర -పొందూరు: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం వంటల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని మండల విద్యాశాఖ అధికారి 1 జి.రాములు అన్నారు. మండలం నరసాపురం లోలుగు ప్రాథమిక పాఠశాలను ఆయన శనివారం హఠాత్తుగా సందర్శించారు. పాఠశాలల ఏజెన్సీలు పరిసరాల పరిశుభ్రత చేయటం నిర్లక్ష్యం చేస్తే క్షమించేది లేదన్నారు. సర్కారు ఆశించిన ఆశయాలకు అనుగుణంగా వండి పెట్టాలన్నారు. పాఠశాల విజిట్ లో భాగంగా లోలుగు, నరసాపురం పాఠశాలల్లో ఉన్న ఆన్లైన్ విద్యార్థుల సంఖ్యను, ఉన్న విద్యార్థుల సంఖ్యను, పరిశీలించారు. ప్రభుత్వం ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఈ తరుణంలో పాఠశాల విద్యార్థులు విద్యాభివృద్ధికి ప్రోత్సావించవలసిన అవసరం ఉందన్నారు. శత శాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోలుగు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఏ. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

రంగస్థల నటుడు ముళ్ళపూడికి ఇండియన్ ఐకాన్ పురస్కారం

విశాలాంధ్ర-జి.సిగడాం/పొందూరు: ప్రముఖ రంగస్థల నటుడు, నంది అవార్డు గ్రహీత, అభినవ దుర్యోధన ముళ్ళపూడి రామచంద్రరావు (ఆర్.సి.హెచ్.అగ్రహారం)స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎంపికయ్యారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఈ అవార్డును నటుడు రామచంద్రరావుకు ప్రదానం చేస్తారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వానం అందింది. రామచంద్రరావు 1987 ముఖానికి రంగు వేసుకుని రంగస్థల రంగంలో అడుగు పెట్టారు. అప్పటి నుంచి వెనక్కి చూడలేదు.అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు.ఇంతవరకు రెండు నంది అవార్డులు, రెండు గరుడ అవార్డులను అందుకున్నారు. ఒంగోలు ఎన్టీఆర్ కళా పరిషత్‌లో రెండు ఉత్తమ అవార్డులను గ్రహించారు. ఆకాశవాణిలో బి.గ్రేడ్ ఆర్టిస్టుగా ఉన్నారు. పాండవోద్యోగ విజయాల్లో దుర్యోధన పాత్ర, అందునా మయసభ సీను ఆయనకు ఆంధ్రావనిలో ఎనలేని గుర్తింపు తెచ్చింది. చింతామణిలో శ్రీహరి పాత్ర, అలాగే ఆయా నాటకాల్లో విశ్వామిత్ర, యయాతి, అర్జునుడు తదితర పాత్రలు ముళ్ళపూడిని విజయపథంలో నడిపించాయి. తాజాగా ఆయనకు ఇండియన్ ఐకాన్ రావడం పట్ల రంగస్థల కళాకారులు ఉయ్యూరు దుర్గాప్రసాద్, ఉరిటి మురళీమోహనరావు, ఎం.జగన్నాథం, కాళ్లకూరి శాంతారాం, బగాది వెంకటరావు, బొడ్డేపల్లి జనార్దనరావు తదితరులు అభినందించారు.

ఆడది అంటే అబల కాదు ఆదిపరాశక్తి

విశాలాంధ్ర-పోలాకి: ఆడది అంటే అబల కాదు ఆదిపరా శక్తి అని డాక్టర్ రవికుమార్ అన్నారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి నాగమణి బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో మండలంలో వెదుల్లవలస వలస హై స్కూల్ కేజీబీవీ హై స్కూల్ పోలాకి గర్ల్స్ హై స్కూల్ మహిళా కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ బాల్య వివాహము వ్యతిరేకించాలని మగవారు కన్నా మహిళలే మిన్న అని అతి బలవంతులని ధైర్యంతో ముందుకు నడవాలని అన్నారు. బాలికల ప్రాముఖ్యత చట్టాలపై బాలికలు తెలుసుకోవాలని ఆయన అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ఉపాధ్యాయులు మహిళా పోలీస్ సృజనాదేవి అంగన్వాడి సూపర్వైజర్స్ శ్రీదేవి దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల వికాసానికి దాతల కృషి అభినందనీయం

- జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజు

విశాలాంధ్ర-జి.సిగడాం/పొందూరు: గ్రంథాలయాల కృషికి దాతలు అందజేస్తున్న కృషి ఎంతయినా అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు అన్నారు.శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి గ్రూప్ 2, డి.ఎస్.సి, ఎస్.ఎస్.సి,రైల్వే రిక్రూట్మెంట్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను, కుర్చీలు, రాక్, అట్టలను పలువురు దాతలు సమర్పించారు. దాతలైన సబ్ రిజిస్ట్రార్ కాయల రవి, శనాపతి సంతోషి, యూనియన్ బ్యాంక్, విశ్రాంత ప్రొఫెసర్ ఎ.కనకరాజులను కార్యదర్శి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 1లైబ్రేరియన్ శంకర్రావు, స్థానిక గ్రంథాలయ లైబ్రేరియన్ సి.హెచ్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత ర్యాలీ

విశాలాంధ్ర-కవిటి: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కవిటి మండల కేంద్రంలో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన జాతీయ సమైక్యత ర్యాలీని మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ దేశ నాయకులు వేషధారణతో ప్రారంభమైన ర్యాలీ కవిటి పురవీధులలో భారత్ మాతాకీ జై, వందేమాతరం, స్వామి వివేకానంద, ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్ ఆశయాలు నెరవేరాలని నినాదాలు చేస్తూ భరతమాత, గాంధీ, శివాజీ, రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, వివేకానంద, అల్లూరి సీతారామరాజు వంటి దేశ నాయకులు వేషధారణతో వెళుతున్న ర్యాలీకి గ్రామంలోని అనేకమంది యువత పాల్గొని వారిపై పూలను వేస్తూ సెల్ఫీలు దిగారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కవిటి తహసిల్దార్ మురళీమోహనరావు విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే దేశభక్తి కలిగి ఉండడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. దేశభక్తి విషయంలో కళ్యాణి పాఠశాల విద్యార్థులు చేసిన వేషధారణ ఎంతగానో ముచ్చటగా ఉందని అన్నారు. అలాగే కవిటి బస్టాండ్లో వేసిన మానవహారం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కవిటి మండల విద్యాధికారి ధనుంజయ మజ్జి పాల్గొని విద్యార్థులకు చక్కనైనటువంటి వేషధారణతో తీసుకొచ్చిన కళ్యాణి యాజమాన్యానికి అలాగే ఉపాధ్యాయులకు అభినందించారు. చిన్నతనం నుంచి విద్యార్థులు ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం వల్ల వారికి వారితో పాటు దేశానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ యువజన సంఘ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పాండవ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ఆరింగి మధు, యువజన సంఘ సభ్యులు ఆరంగి రాజు, నారాయణమూర్తి, ఉమా, ఏవో రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవి తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలవలసకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-కవిటి: మాజీ జడ్పీ ఛైర్పర్సన్ స్వర్గీయ పాలవలస రాజశేఖరం చిత్రపటానికి ఎమ్మెల్సీ నర్తు రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శనివారం పాలకొండ లో రాజశేఖర్ స్వగృహంలో పాలవలస రాజశేఖరం సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీ నర్తు రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన రాజకీయ నాయకుడుగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యునిగా, భారతదేశ రాజ్యసభ, పార్లమెంటు సభ్యునిగా చేసిన సేవలు మరువలేమని రామారావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, ఇప్పిలి కృష్ణారావు, పిఎం తిలక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు ప్రజలచేతిలో వజ్రాయుధం

విశాలాంధ్ర-పొందూరు : ప్రజాస్వామ్యదేశంలో ఓటు అత్యంత కీలకమైన దని, ఓటు ప్రజలచేతిలో వజ్రాయుధమని తహసీల్దార్ వెంకటేష్ రామానుజులు అన్నారు. మండల కేంద్రం పొందూరులో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు పార్టీల భవిష్యత్తు ప్రజలచేతిలోనే ఉంటుందన్నా రు. అర్హతపొందిన యువత విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలనుంచి ఆర్టీసీ కాంప్లెక్స్వరకు ర్యాలీ నిర్వహించి కాంప్లెక్స్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.మన్మధరావు, ఎస్ఐ సత్యనారాయణ, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రిక్త హస్తాలతో దావోస్ నుంచి బాబు

- సుమారు 90 కోట్లు బూడిదపాలు

- నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: దావోస్ పర్యటనకు సుమారు నెలరోజుల ముందు నుంచే చంద్రబాబు తన ఎల్లో మీడియా చేసిన హడా వుడి సాదాసీదాగా లేదని, తీరా చూస్తే దావోస్ నుండి రిక్త హస్తాలతో చంద్రబాబు వెనుదిరిగారని ఇది తన ఘోర వైఫల్యానికి నిదర్శనం అని, దీనికైన సుమారు 90 కోట్లు ఖర్చు బూడిద పాలైందని ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. తన ఎల్లో మీడియా తోవిజనరీ అని బాకాలు ఊదించుకున్న బాబుగారు దావోస్ నుండి ఎటువంటి పెట్టుబడులు తీసుకురాలేకపోవడం నిజంగా శోచనీయం. పక్క రాష్ట్రం తెలంగాణ సుమారు 1లక్షా 35వేల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షించగలిగిందని, మన రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కక్ష సాధింపులపై పెట్టిన శ్రద్ధ పాలన పై లేదని, గతసారి మొదటిసారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి తన మొదటి ప్రయత్నంలోనే సుమారు 1 లక్షా 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించారని అప్పట్లో పవన్ కళ్యాణ్ దీనిపై స్పందిస్తూ స్వదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చు కోవడానికి కోట్లు ఖర్చుపెట్టి దావోస్ వరకు వెళ్ళాలా! అంటూ ఎద్దేవా చేశారని, మరి ఏ ఒప్పందాలు లేకుండా సుమారు 90 కోట్లు ఖర్చు పెట్టి రిక్త హస్తాలతో తిరి గొచ్చిన చంద్రబాబు పై ఇప్పుడు ఏమీ మాట్లాడటం లేదని రవికుమార్ అన్నారు. చంద్రబాబు ని తన కుమారుడు లోకేష్ ని ఎప్పుడూ జాకీలు పెట్టి లేపే తమ ఎల్లో మీడియా ఏం రాయాలో తెలియని దిక్కు తోచక అయోమయంలో ఉందని చింతాడ రవికుమార్ తెలిపారు.

పశు వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-పొందూరు: మండలం కృష్ణాపురం గ్రామంలో శనివారం పశు ఆరోగ్య శిబిరం విజయవంతం అయింది. ఆ గ్రామానికి చెందిన 44 మంది రైతులకు సంబంధించిన 62పాడి పశువులకు లోలుగు పశు వైద్యాధికారి డాక్టర్ కే. దివ్య వైద్య సేవలు అందించారు. లేత దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. ముందుగా గ్రామ సర్పంచ్ అంబళ్ల శ్రీనివాస్ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కోట్లాది రూపాయలు వెచ్చించి పాడి పశువుల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగ క్షేమమే ముఖ్య ఉద్దేశంతో పాడి పశువుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సర్కారు ఇచ్చే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రైతాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత గార లక్ష్మణరావు, జిల్లా జనసేన నాయకులు గార బాబురావులతోపాటు వెటర్నరీ అసిస్టెంట్స్ వి.అప్పలరాజు, బి. స్వాతి, దిలీప్, శ్రీను, రమణలతో పాటు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చిపేట పాఠశాలకు 'ఐ.డి.బి.ఐ' బ్యాంక్ వితరణ

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని మడపాం పంచాయితీ బుచ్చిపేట గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలకు శనివారం ఐ.డి.బి.ఐ బ్యాంక్ శ్రీకాకుళం శాఖ సి.ఎస్.ఆర్ ఇనీషియేటివ్ ప్రోగ్రాంలో భాగంగా మౌళిక సదుపాయాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఐ.డి.బి.ఐ బ్యాంక్ మేనేజర్, శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కె.శారదకు 15బెంచీలు, వాటర్ ప్యూరిఫైర్ మిషన్, ఐరన్ లాకర్ అందచేశారు. వీటిని మండల విద్యాశాఖ అధికారి, పి.దాలినాయుడు ఐరన్ లాకర్‌ను ప్రారంభించారు. అనంతరం ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్, శ్రీకాంత్ మాట్లాడుతూ బుచ్చిపేట పాఠశాలలో గతంలో చదువుకున్నానని, చదువుకున్న పాఠశాలకు అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఈ వస్తువులు అందించామన్నారు. పాఠశాలకు వస్తువులు అందించిన బ్యాంక్ మేనేజర్, శ్రీకాంత్, బ్యాంక్ ఉద్యోగి, జగదీష్, ప్రదీప్‌కు పాఠశాల హెచ్.ఎం, శారద, ఉపాధ్యాయులు, బి.సునీత, ఎం.రాంబాబు అభినందనలు తెలియచేశారు.

డొంకూరు బీచ్ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

- రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-కవిటి: డొంకూరు బీచ్ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డొంకూరు గ్రామ జనసేన పార్టీ నాయకులు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ లొల్ల రాజేష్‌కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా శనివారం డొంకూరు గ్రామ జనసేన పార్టీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డొంకూరు గ్రామంలో ముఖ్యంగా తాగునీటి సమస్య అలాగే డొంకూరు బీచ్ అభివృద్ధి చేసి పర్యటన కేంద్రంగా చేయాలని వినతి పత్రంను ఆయనకు అందజేశారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాజేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కృష్ణ, బైపల్లి దాలయ్య, జోగారావు, ధర్మ రావు, ఢిల్లీస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంచు దుప్పట్లో పల్లెలు... వణుకుతున్న ప్రజలు

విశాలాంధ్ర - జలుమూరు : గత రెండు రోజులుగా తెల్లవారుజామున కురుస్తున్న మంచుతో ప్రజలు వణుకుతున్నారు. మొదలే శీతాకాలం దానికి తోడు మంచు ప్రభావం గ్రామాల్లో ప్రజలుఇంటి నుండి బయటకు రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజాము నుండి సుమారు 8 గంటల వరకు మంచు దట్టంగా ఉండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ద్విచక్ర వాహన ప్రయాణానికి అనేక ఇబ్బందులు కలుగు తున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తపరిచారు.

పశు వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - కొత్తూరు : రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సిరుసువాడ గ్రామంలో ఉచిత పశు వైద్య శిభిరాన్ని ఎంఎల్ఏ మామిడి గోవిందరావు ప్రారంభించారు వైద్యుల సమక్షంలో రైతులు. తమ పశువులకు ఎటువంటి వ్యాధి లక్షణాలు సోకాకుండా టీకాలు వేయించు కోవాలని ఎంఎల్ఏ మామిడి గోవిందరావు.అన్నారు. కొత్తూరు మండలం శిరుసువాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరంలో ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక వధకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువులకు ట్యాగింగ్ చేయుంచుకోవాలని అలాగే పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలని అప్పుడే ఎటువంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చని,పాడి పశువుల పెంపక రైతులకు పశు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని గ్రామ రైతులకు మరియు అధికారులకు సూచించారు.అనంతరం పాడి రైతులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిడిఏహెచ్ శ్రీకాకుళం డాక్టర్ పి.రామ్ మోహన్ రావు, ఈవో డిఎల్ డి ఏ సిహెచ్ సత్యప్రకాష్, ఏడి డియల్ డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ సిహెచ్ సుబ్రహ్మణ్యం ఏడి సరుబుజ్జిలి, డాక్టర్ జి నారాయణరావు ఏడి కొత్తూరు, డాక్టర్ బి శ్రీనివాసరావు ఏడి సీతంపేట, డాక్టర్ పి అనిల్ విఏఎస్ కొరసవాడ, డాక్టర్ టి.హరికృష్ణ విఏఎస్ మెట్టూరు, మరియు ఇతర పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామ పాడి రైతులు, కూటమినాయుకులు, అధికారులు తదితరులు పాల్గున్నారు.

మన కుటుంబంగా వృద్ధాప్య సేవలు..ఆదర్శంగా నిలుస్తున్న సీనియర్ సీటిజన్లు

విశాలాంధ్ర - పలాస/వజ్రపుకొత్తూరు : అందరు 60 ఏళ్లు దాటిన సీనియర్ సీటిజన్లు. వారు అందరు ఏకమై మన కుటుంబంగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. ప్రతి ఏడాది నలుగురు వృద్ధులకు ఘనంగా సన్మానిస్తూ వజ్రపుకొత్తూరు మండలంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవల మన కుటుంబం 6 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరు కలిసి ఉత్సాహంగా వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. తమలో ఎవరికైనా ఆపద వస్తే మేమందరం ఉన్నామని భరోసా ఇస్తున్నారు. ఇప్పటికే సొంత నిధులు వెచ్చించి పల్లిసారథి శ్మశాన వాటికను అందంగా తీర్చిదిద్దారు. పార్కుగా ఏర్పాటు చేసుకొని కూర్చునేందుకు కూర్చీలు అమర్చారు. అలాగే గ్రామానికి ఎటువంటి అవసరమొచ్చినా వాటిని పరిష్కారించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. శనివారం కంచికామాక్షి ఆలయ ఆవరణలో సమావేశమై సీనియర్ సభ్యులైన కంబల రామ్మూర్తి, పోతనపల్లి నారాయణమూర్తి, బుడత మోహనరావు, రెయ్యి అప్పారావులను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తామాడ కామేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా రెయ్యి పాపారావు, కార్యదర్శిగా బయ్యా క్రిష్ణ మస్టారు, సంయుక్త కార్యదర్శిగా బత్తిన హేమంతరావు, ట్రెజరరీగా రెయ్యి రుద్రనారాయణలను ఎన్నుకున్నారు.

ఘనంగా ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట తహశీల్దార్ బి.అప్పలస్వామి ఆధ్వర్యంలో శనివారం ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఏర్పాటై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఓటు హక్కుపై మరింత అవగాహన కల్పించి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సమాజాన్ని చైతన్యపరిచడంలో భాగంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు మెయిన్‌రోడ్డులో అవగాహన ర్యాలీ నిర్వహించి ఓటర్లను చైతన్యపరిచారు. ఓటుహక్కు రాజ్యాంగం ప్రసాదించిన వరమని 18 ఏళ్లు వయస్సు నిండిన ఓటు హక్కు పొందాలని కోరారు. ప్రతి ఎన్నికల్లోను ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. గాంధీ మండపం కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి అందరినీ అవగాహన కల్పించారు. ఉప తహశీల్దార్ ఉమామహేశ్వరరావు, సీఎస్‌డిటీ టి.కూర్మారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, బీన ఆనంద్, ఢిల్లీరావు, విఆర్వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని వజ్రపుకొత్తూరు తహశీల్దార్ సీతరామయ్య అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మండల కార్యాలయం నుంచి వజ్రపుకొత్తూరు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థుల చేతుల్లో దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని, తమ ఓటు వచ్చినప్పుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తశీల్దార్ మురళీ, మండల విఆర్‌వోల సంఘం అధ్యక్షులు ఇప్పిలి వెంకటరావు, విఆర్‌వోలు తామాడ వసంతరాజు, రామక్రిష్ణ, కూర్మారావుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎంపిక

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం నూతన ఎఫ్.పి.వో సాధారణ సమావేశంలో నూతన కమిటీ ఎంపిక నిర్వహించారు. అధ్యక్షురాలుగా బర్ల సుజాత, ఉపాధ్యక్షులుగా దున్న రాజారావు, సెక్రటరీగా బత్తిని హేమ, జాయింట్ సెక్రటరీ లండ బోగురాజు, కోశాధికారిగా పోతనపలి పద్మావతిలను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. కార్యక్రమంలో ఎపిఎం గొడబ ప్రసాదరావు, ఎఫ్‌పివో ఇన్‌చార్జీ సిసి హరి ప్రియ, సత్యన్నారాయణ, మండల టీడీపీ అధ్యక్షులు సూరాడ మోహనరావు, సౌజన్యలు పాల్గొన్నారు.

బీటీ రోడ్డును శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గోవిందరావు

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : మండలంలోని దబ్బపాడు గ్రామం నుంచి అగ్రహారం వరకు సుమారు రూ.70లక్షల వ్యయం గల జాతీయ గ్రామీణ ఉపాది పథకం ద్వారా మంజూరైన బిటి రోడ్డును పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలోనే ప్రతీ గ్రామం అభివృద్ధి చెందుతుందని కూటమి ప్రభుత్వం ఏర్పడి నుంచి ప్రతీ గ్రామంలో సిసి రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జమ్మి పద్మావతి, మోహనరావు, సర్పంచ్‌లు,కూటమి నాయకులు వెలమల గోవిందరావు,కొవిలాపు క్రిష్ణమాచారి,నడిపిల్లి నారాయణరావు,అంపిలి పోలినాయుడు,పిర్ల సీతారాం,శివ్వాల తేజేశ్వరరావు,పలు శాఖ అధికారులు తధితరులు పాల్గొన్నారు.

మందసలో బి.ఎస్.ఎన్.ఎల్ సేవలు కరువు..!



విశాలాంధ్ర - మందస : మండలం మందస ,హరిపురం, ఉద్దానం ,గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన బి ఎస్ ఎన్ ఎల్ సేవలు అంతంత మాత్రం గానే ఉన్నాయి. వినియోగదారులు బి ఎస్ ఎన్ ఎల్ సెల్ ఫోన్లు నుంచి ఇతరులకు కాల్స్ చేయాలంటే ఫోన్లు పనిచేయవు. ఎప్పుడు పనిచేస్తాయో ఏ రోజు పనిచేస్తాయో తెలియని పరిస్థితి ఈ మండలంలో నెలకొంది.ఇక వాట్సాప్ ను వినియోగించే వినియోగదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. వాట్సాప్ నెట్ వర్క్ సక్రమంగా ఉండదు . బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డులు వినియోగించే వినియోగదారుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. వినియోగదారులు సమస్యలను ఆ సంస్థ పూర్తిగా పట్టించు కోవడం లేదు.ఇటీవల కాలంలో రకరకాల అఫర్లు ప్రకటనల వలన బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు శాతం పెరిగింది. బిఎస్ఎన్ఎల్ సిమ్‌లు తీసుకోవడంలో వినియోగదారులు ఆసక్తి కనబరుస్తున్నప్పటికి సంబధిత యంత్రాంగం వినియోగదారులకు సేవలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందుతోంది. బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు నిరాశ చెందే విధంగా యంత్రాంగం చర్యలు ఉండడం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ స్పందించి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని వినియోగ దారులు కోరుతున్నారు .

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - మందస : ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని శాతవాహన కళాశాల ఏ.ఓ బి.శివ అన్నారు. ఈ మేరకు శనివారం జాతీయ ఓటర్ల దినో త్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు బి దుదిష్టి నాయుడు మరియు ఎం.భాస్కర రావులు మాట్లాడుతూ భారతదేశ ఎన్నికల సంఘం స్థాపనకు గుర్తుగా దేశవ్యాప్తంగా 2011 నుండి ప్రతి ఏటా జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. కొత్త ఓటర్లను ప్రోత్సహించడం, సులభతరం చేయడం మరియు నమోదును పెంచడమే ఓటర్ల దినోత్సవ లక్ష్యం అన్నారు. బాధ్యతగల పౌరులుగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ మరియు డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ పిఓ లు ఎన్.రామకుమార్, బి.శాంతారావు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారిభద్రత అవగాహన ప్రచార ర్యాలీ

విశాలాంధ్ర - మందస : మందసలో శనివారం రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ కే కృష్ణ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటారు వాహనాలు పై ప్రచారాన్ని నిర్వహించారు. దారి పొడవునా నినాదాలు చేస్తూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. హెల్మెట్ ధరించడం వలన ప్రయోజనాలు వివరించారు. అనంతరం ర్యాలీని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.వాహనానికి సంబందించిన అన్ని రకాల పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని సూచించారు. నిబంధనలకు భిన్నంగా రోడ్డు పై అధిక శబ్దంతో హారన్ మోగిస్తూ అతి వేగంగా వాహనాన్ని నడప వద్దని కోరారు.వాహన దారులు నిబంధనలకు భిన్నంగా వ్యవరిస్తే మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని అన్నారు.వాహనాలను అతివేగంగా నడిపి ప్రాణాలు పోగొట్టు కోవద్దని రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది,పలువురు ప్రభుత్వ ఉద్యోగులు,స్థానిక యువకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 28లోగా వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోండి : సీఈవో వేణు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం చల్లవానిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులు ఫిబ్రవరి 28 లోగా ఏడు శాతం వడ్డీతో రుణాలు రెన్యువల్ చేసుకోవాలని సహకార సంఘ కార్య నిర్వహణ అధికారి వాన వేణు కోరారు. పిఎసిఎస్ వ్యవసాయ రుణం తీసుకున్న రైతులు ఏడు శాతం వడ్డీతో పాటు ఒరిజినల్ 1బి బయోమెట్రిక్ పాస్ బుక్ ఆధార్ కార్డు జిరాక్స్ ఒక ఫోటో తీసుకుని పిఎసిఎస్ కార్యాలయానికి అందజేయాలని సీఈఓ కోరారు. లేకుంటే 13శాతం అపరాధ వడ్డీతో లోను మొత్తం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. రైతుల ఈ విషయాన్ని తెలుసుకొని సహకరించాలని సీఈవో వాన వేణు కోరారు.

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల తుది పరిశీలన

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం వేడుకలు జరగనున్న శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో తుది ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. వేడుకల ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులను అడిగారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన జాగ్రత్తలను పాటించాలని, అన్ని శాఖల అధికారులు సంయుక్తంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు.

76 మంది పిల్లలతో 76 అనే అక్షర రూపం

విశాలాంధ్ర - జలుమూరు : నేడు జరగబోయే 76వ గణతంత్ర వేడుకలు సందర్భంగా సారవకోట మండలం అవలింగి జె బి టి పాఠశాల ఆధ్వ ర్యంలో శనివారం మధ్యాహ్నం 76 మంది పిల్లలచే అక్షరమాల చేపట్టారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు అవలింగి, చీడిపూడి, బుడితి గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో చేరుకున్నారు. ప్రతి జాతీయ పండుగలు ఇతర సాంప్రదాయ పండుగలను ఈ పాఠశాల ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించుకుంటూ ఈ ప్రాంత ప్రజల మన్ననలను పొందుతున్నారు. తల్లిదండ్రులు సహకారం పెద్దలు సహకారమే మా పాఠశాలకి సూచనలు సలహాలని పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ తెలిపారు.

సైబర్ క్రైంపై పోలీసులు పర్యవేక్షణ

విశాలాంధ్ర - పొందూరు : సచివాలయం మహిళా పోలీసులు గ్రామాల్లో సైబర్ క్రైమ్ ఉంటే వేగవంతంగా తెలియపరచాలని ఎస్ఐ సత్య నారాయణ మహిళా పోలీసులకు ఆదేశించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండల మహిళా పోలీసులకు నిర్వహించే సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. గ్రామాలు శాంతియుతంగా సామరస్యంగా నిలిచేలా మీరు పని చేయాలని కోరారు. లా అండ్ ఆర్డర్ ను అతిక్రమించి వ్యవహరించే వారు ఎంతటి వారైనా క్షమించవద్దని కోరారు. దేశానికి పట్టుకొమ్మలు లాంటి గ్రామాల్లో రక్షక బటులై రక్షించవలసిన బాధ్యత మీదన్నారు. గ్రామ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు. మితిమీరిన దౌర్జన్యాలకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నలుమూలల నుండి సచివాలయ మహిళా పోలీసులు హాజరయ్యారు.

బంగారం కోసమే కళావతి హత్య

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైమ్ : బంగారం కోసమే వివాహిత కళావతిని జనరేటర్ మెకానిక్ శరత్ హత్య చేశాడని అడిషనల్ ఎస్పీ కె.వి.రమణ తెలిపారు. శ్రీకాకుళం నగరంలో గల న్యూకాలనీలోని ఓ ఇంట్లో ఇటీవల పొందూరు మండలం మొదలవలసకు చెందిన కళావతి శవమై కనిపించారు. ఈ కేసులో నిందితుడు శరత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అందుకు సంబంధించిన వివరాలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ వివరించారు. వ్యసనాలకు బానిసైన శరత్ మిత్రుల వద్ద సొమ్మును అప్పుగా తీసుకున్నాడని, వారు తిరిగి చెల్లించమని ఒత్తిడి తేవడంతో కళాను అంతమొందించి ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని తస్కరించాలని పథక రచన చేశాడన్నారు. దానిని ఆచరణలో పెట్టి కళాను అంతమొందించాడని తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 82.5 గ్రాముల బంగారాన్ని రికవరి చేశామన్నారు. కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించారు.

ప్రాంగణం కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని ఎన్టీఆర్ నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారిక కేంద్రం (మహిళా ప్రాంగణం)లో అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్, టైలరింగ్ కోర్సుల్లో ఆసక్తి మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా మేనేజర్ పి. విమల శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2 నెలల కాల వ్యవధి గల అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్టో చేరేందుకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 45 రోజుల కాలవ్యవధి టైలరింగ్కు కనీసం ఎనిమిదవ తరగతి చదివి ఉండాలన్నారు. 18-35 ఏళ్ల లోపు మహిళలు చేరేందుకు అర లని చెప్పారు. శిక్షణ పొందిన మహిళలకు ఉచిత భోజన, వసతి కల్పిస్తామని, డే స్కాలర్సుకు శిక్షణా కాలానికి రూ.వెయ్యి రవాణా ఖర్చులు చెల్లిస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్లు 9948530183,7416764419కు సంప్రదిం చాలన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ రామారావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రణస్థలం : ఘనంగా టీడీపీ శాసనమండలి సభ్యులు, టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దువ్వారపు రామారావు పుట్టినరోజు వేడుకలు శనివారం రణస్థలం మండలకేంద్రంలో స్టేట్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము అధ్యర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం నాయకులు నౌపడ రామారావు సోపేటి రామారావు ధర్మవరపు శంకర్ జొన్నాడ భాస్కర్ దమర్సింగి మహా లచ్చుము కోస్తి పాపారావు అప్పన్న రమణ సూర్యనారాయణ తమాడ ప్రసాద్ లక్ష్మణరావు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - కొత్తూరు : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని స్థానిక శ్రీవెంకటేశ్వర డిగ్రీ కాలేజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ర్యాలీ మానవ హారంతో పాటు ఓటు ఆవశ్యకత ను తెలుపుతూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమం లో కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ విభాగం విద్యార్డులు. ముఖ్యులు తహసీల్దార్ వేణుగోపాల్ రావు, ఎంపిడిఓ నీరజ ,కాలేజ్ ప్రిన్సి పాల్ గేదల కృష్ణారావు లున్నారు.

ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఓటు వినియోగంపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ ఆవరణలో శనివారం ర్యాలీలు నిర్వహించారు. బీఆరియూలో వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని, ఆర్జీయూకేటీ క్యాంపస్లో క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ అధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

ఘనంగా 'శ్రీ జ్ఞానజ్యోతి'లో గణతంత్ర దినోత్సవ వేడుక

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో శనివారం ముందస్తు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా స్కూల్‌కు చెందిన విధ్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషాధారణలతో పట్టణంలో పలు వీధుల్లో తిరిగి, దేశం కోసం ప్రాణాలర్పించిన నాయకుల గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సంధర్భంగా స్కూల్‌కు చెందిన విధ్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎక్సైజ్ ఎస్.ఐ, గురు మూర్తి మాట్లా దుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన దేశ భక్తులను మరిచిపోకూడదని, 18సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, రాంబాబు, వార్డ్ మెంబర్, రామారావు, శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్ మెంట్, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్య న్నారాయణ, పాగోటి లక్ష్మీ, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, విధ్యార్థులు ఉన్నారు

సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...

మండలంలోని సత్యవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ల దిన్సోవాన్ని విద్యార్థులు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విధ్యార్ధులు పలు రకాల దుస్తులు ధరించి, ఓటు అనే నినాదంతో ప్రదర్శన నిర్వహించారు.